సాక్షి
పల్నాడు
శుక్రవారం । 3 । నవంబర్ । 2023





క్లుప్తంగా

మూడో దశ సమగ్ర సర్వే పనులు వేగవంతం
జేసీ సంపత్ కుమార్ ఆదేశం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన సమగ్ర భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో గురువారం జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ రెవెన్యూ, సర్వే అధికారులతో సమగ్ర భూ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సర్వే పనుల పురోగతిపై చర్చించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ జిల్లాలో మూడో దశ కింద 100 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ చేపట్టామని, వీటిలో ఇప్పటికే 29 గ్రామాల్లో 13 నోటిఫికేషన్లు జారీచేశామన్నారు. మిగిలిన గ్రామాల్లో జరుగుతున్న గ్రౌండ్ వ్యాలిడేషన్, గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తిచేసి నిర్దేశిత గడువు డిసెంబర్ మాసాంతంలోగా పూర్తిచేయాలని అధికారులను జేసీ ఆదేశించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, ఆర్డీఓలు పి.సాయిబాబా, మాధవి, ఏడీ సర్వే శ్రీనివాస్, రెవెన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత శిక్షణ తరగతులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఈ నెల 4వ తేదీ నుంచి నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కటింగ్ అండ్ టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, స్క్రీన్ ప్రింటింగ్, బాతిక్ ప్రింటింగ్, జామ్ అండ్ జ్యూస్ తయారీ, బ్యూటీ కేర్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఏసీ,రిఫ్రిజరేటర్ మెకానిజం తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామని, ఆసక్తి ఉన్న వారు విజయవాడలోని సంస్థ కార్యాలయంలో నేరుగా కానీ, 0866–2470420 నంబరులో గానీ సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

గ్రంథాలయ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పటమట(విజయవాడతూర్పు): గ్రంథాలయ శాస్త్ర సర్టిఫికెట్ కోర్సు శిక్షణ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ రావి శారద గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గుర్తింపుతో డిసెంబర్ మొదటి వారం నుంచి ప్రారంభమయ్యే ఈ కోర్సుకు 18 ఏళ్లు నిండిన ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చని, 5 నెలల పాటు జరిగే ఈ శిక్షణ తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో ఉంటుందని, ప్రభుత్వ రిజర్వేషన్లు పాటిస్తూ ఇంటర్మీడియెట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేస్తామని తెలిపారు. ఇది రెగ్యులర్ కోర్సు కాబట్టి అడ్మిషన్ పొందిన అభ్యర్థులు ప్రతిరోజూ తరగతులకు రావాలని, శిక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాలకు ప్రిన్సిపాల్, పాతూరి నాగభూషణం స్కూల్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, శ్రీ సర్వోత్తమ భవనం, విజయవాడ పేరుతో రూ.10 మనీఆర్డర్ పంపాలని, లేదా నేరుగా అభ్యర్థులు నేరుగా వచ్చి రూ.5 చెల్లించి దరఖాస్తు పొందవచ్చని అన్నారు. వివరాలకు 0866–2472313, 9290670671 నంబర్లో సంప్రదించాలని ఆమె కోరారు.

డార్మిటరీలో వ్యక్తి మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ డార్మిటరీలో ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విశాఖపట్నంకు చెందిన పాలిమేర నూకరాజు అప్పారావు(48) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అతను పని నిమిత్తం సోమవారం నగరానికి వచ్చి బస్టాండ్ సమీపంలోని బాలాజీ డార్మిటరీలో ఓ బెడ్ తీసుకుని ఉంటున్నాడు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో బెడ్ మీద ఉలుకూ పలుకూ లేకుండా ఉండడాన్ని డార్మిటరీ సిబ్బంది గమనించారు. అతనిని పరీక్షించి చూసి మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుని వివరాలు సేకరించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బంగారు ఆభరణాల చోరీ పై కేసు

పెనమలూరు: బంగారు ఆభరణాల చోరీ ఘటనపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. తాడిగడప విద్యానగర్‌కు చెందిన జి.జయశ్రీ జిమ్ ట్రైనర్‌గా పని చేస్తోంది. ఆమె తన మెడలో ఉన్న 24 గ్రాముల బంగారు ఆభరణాలు హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచి ఇంట్లో నిద్ర పోయింది. అయితే అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగ కిటికీలో నుంచి హ్యాండ్ బ్యాగ్ తీసుకుని అందులో బంగారు ఆభరణాలు చోరీ చేశాడు. అలికిడి అవటంతో జయశ్రీ కుటుంబ సభ్యులు లేచి చూడగా దొంగ పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు విద్యార్థులకు సామర్థ్య సర్వే పరీక్ష

- అభ్యసన సామర్థ్యాలపై అంచనా కోసం సర్వే
- ఉమ్మడి జిల్లాలో ఎంపిక చేసిన 1434 పాఠశాలల్లో...
- 3, 6, 9 తరగతుల విద్యార్థులకు పరీక్ష
- ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖాధికారులు
- ఇప్పటికే విద్యార్థులకు ప్రాక్టీస్ టెస్ట్‌ల నిర్వహణ



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న డీఈఓ తాహెరా సుల్తానా(ఫైల్)



పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు(ఫైల్)

కంకిపాడు(పెనమలూరు)/వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేంద్ర పాలిత ప్రాంతాల్లో పాఠశాల విద్యావ్యవస్థ స్వరూపాన్ని, ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న అభ్యసన ఫలితాలను అంచనా వేసేందుకు దేశవ్యాప్తంగా నవంబర్ మూడున స్టేట్ ఎడ్యుకేషన్ ఎచీవ్‌మెంట్ 'సర్వే–2023 (ఎస్‌ఈఏఎస్) నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీనిలో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న మూడు, ఆరు, తొమ్మిది తరగతుల విద్యార్థులకు ఓఎంఆర్ షీట్స్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు వర్క్‌షాప్‌లను కూడా విద్యాశాఖ అధికారులు పూర్తి చేశారు. ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయాల్సి ఉండటంతో ఎన్సీఈఆర్టీ మోడల్ ప్రశ్నపత్రాలను తయారు చేసి విద్యార్థులతో ప్రాక్టీస్ టెస్టు రూపంలో గత నెల 27నుంచి ఈ నెల రెండో తేదీ వరకూ నిర్వహించాయి.

సర్వే ఎందుకంటే...

ఈ సర్వే ఫలితాల ద్వారా విద్యార్థుల విద్యా సామర్థ్యాలు, అభ్యసన అంతరాలను గుర్తించడంతోపాటు అమలవుతున్న విద్యా విధానం, బోధనా అభ్యసనాల్లో లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టనున్నారు. విద్యార్థులను తెలుగు/ఇంగ్లిష్, గణితంపై పరిజ్ఞానం అంచనా వేసి జాతీయ సగటుతో పోల్చి రాష్ట్రాల సగటుతో ర్యాంక్‌లు ఇవ్వనున్నారు. గత మూడేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యా వ్యవస్థలో చేపట్టిన విప్లవాత్మక మార్పులతో జాతీయ సగటుతో పోల్చితే రాష్ట్ర సగటు ఎక్కువగా ఉండవచ్చని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 1434 పాఠశాలల్లో పరీక్ష ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుమారు 1434 విద్యాసంస్థల్లో 46,573 మంది విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి వారి సామర్థ్యాలపై సర్వే చేపడతారు. ఎన్టీఆర్ జిల్లాలో 447 ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన 22,405 మంది విద్యార్థులు పాల్గొనున్నారు. అందులో మూడో తరగతికి చెందిన వారు 7251 మంది, ఆరో తరగతికి చెందిన వారు 7546 మంది, తొమ్మిదో తరగతికి చెందిన వారు 7608 మంది విద్యార్థులు పాల్గొనున్నారు. కృష్ణాజిల్లాకు చెందిన 987 విద్యాసంస్థలకు చెందిన 24,186 మంది పాల్గొననున్నారు. అందులో మూడో తరగతికి చెందిన 7004 మంది, ఆరో తరగతికి చెందిన 8424 మంది, తొమ్మిదో తరగతికి చెందిన 8140 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

ఏ తరగతులకు ఎలా...

సామర్థ్య పరీక్ష ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుంది. 3వ తరగతి విద్యార్థులకు 60 నిమిషాల పరీక్ష సమయం ఉంటుంది. లాంగ్వేజ్ 10 ప్రశ్నలు, న్యూమరసీ 10 ప్రశ్నలు, గణితం 10 ప్రశ్నలు, సాధారణ లాంగ్వేజ్‌లో 10 ప్రశ్నలు ఉంటాయి. 6వ తరగతి విద్యార్థులకు 75 నిమిషాల పరీక్షా సమయం ఉంటుంది. ఎఫ్ఎల్ఎన్ లాంగ్వేజ్ 10 ప్రశ్నలు, న్యూమరసీ 10 ప్రశ్నలు, గణితం 15 ప్రశ్నలు, లాంగ్వేజ్ 15 ప్రశ్నలు ప్రశ్నపత్రంలో వస్తాయి. 9వ తరగతి విద్యార్థులకు 90 నిమిషాల సమయం ఉంటుంది. ఎఫ్ఎల్ఎన్ లాంగ్వేజ్ 10 ప్రశ్నలు, న్యూమరసీ 10 ప్రశ్నలు, గణితం 20 ప్రశ్నలు, లాంగ్వేజ్ 20 ప్రశ్నలు ఉండనున్నాయి. పరీక్ష నిర్వహణకు డిగ్రీ, డైట్, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు 1087 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. వీరంతా పరీక్ష కేంద్రాల్లో ఫీల్డ్ ఇన్విస్టిగేటర్లు(ఇన్విజిలేటర్లు)గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వీరితో పాటుగా ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు 47 మందిని ఎంపిక చేసి బ్లాక్ లెవల్ కోఆర్డినేటర్లుగా నియమించారు.

సామర్థ్య పరీక్షకు ఏర్పాట్లు పూర్తిచేశాం



స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాం. ఉపాధ్యాయులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లకుండా, పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బ్లాక్ లెవల్ కోఆర్డినేటర్లు, ఫీల్డ్ ఇన్విస్టిగేటర్లకు శిక్షణ అందించాం. ఎంపిక చేసిన పాఠశాలల్లో 3, 6, 9 తరగతుల విద్యార్థులు సర్వేలో భాగస్వాములు కావాలి.

–తాహెరా సుల్తానా, డీఈఓ, కృష్ణాజిల్లా

మంచి ఫలితాలు వచ్చే విధంగా చర్యలు



గత మూడేళ్లుగా తెలుగుతో పాటు ఇంగ్లిష్ మాధ్యమం కలిపి ఉన్న పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. దీంతో ప్రతి విద్యార్థి ఇంగ్లిష్ మీడియంలోనే ఈ పరీక్ష రాసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి విద్యార్థికి రెండు ఓఎంఆర్ షీట్స్ అందిస్తాం. ఎస్సీఈఆర్టీ సూచనల మేరకు పరీక్ష నిర్వహించేలా హెచ్ఎంలు కృషి చేయాలి.

–కేవీఎస్ కుమార్, డీవైఈవో, ఎన్టీఆర్ జిల్లా

పాత గొడవల నేపథ్యంలో యువకుల మధ్య ఘర్షణ

కంచికచర్ల: ఏడాది క్రితం ఓ యువతి విషయంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవ నేపథ్యంలో మరోసారి ఘర్షణకు దారితీసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నందిగామ రూరల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్ కథనం మేరకు డిగ్రీ పూర్తిచేసిన కంచికచర్లకు చెందిన కె.శ్యామ్‌కుమార్, అవినాష్ అనే యువకుడు వరసకు అన్నదమ్ములు. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన హరీష్ కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తిచేశాడు. ఏడాది కిందట అవినాష్, హరీష్ ఇద్దరూ ఒకే అమ్మాయిని ప్రేమించారు. ఆ అమ్మాయి హరీష్‌తో చనువుగా ఉంటుండటంతో జీర్ణించుకోలేని అవినాష్ ఆ విషయాన్ని తన సోదరుడు శ్యామ్‌కుమార్‌తో చెప్పాడు. వారిద్దరూ కలసి హరీష్‌ను చితకబాదారు. ఆ సమయంలో హరీష్ ఒక్కడే అవడంతో వారినేమీ చేయలేక మిన్నకుండిపోయాడు. ఇదిలావుండగా మంగళవారం కళాశాలలో బీటెక్ సర్టిఫికెట్లు తీసుకుని వెళ్లేందుకు హరీష్ వినుకొండ నుంచి కంచికచర్ల వచ్చాడు. నలుగురు స్నేహితులతో కలసి కంచికచర్లలోని ఓ స్నేహితుడి కారును తీసుకున్న హరీష్, ఆ కారులో శ్యామ్‌కుమార్‌ను ఎక్కించుకున్నాడు. విజయవాడ వరకు తీసుకువెళ్లి మిగతా నలుగురితో కలిసి శ్యామ్‌కుమార్‌ను చితకబాదాడు. ఆ తర్వాత కారును శ్యామ్‌కుమార్‌కు ఇచ్చి, కంచికచర్లలో అప్పగించమని చెప్పి హరీష్ తన స్నేహితులతో కలసి వినుకొండ వెళ్లిపోయాడు. శ్యామ్‌కుమార్ కారును కంచికచర్ల తీసుకువచ్చి కారు యజమానికి అప్పగించాడు. తనపై హరీష్ దాడి చేసిన విషయం కంచికచర్ల పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఫిర్యాదు చేశాడు. శ్యామ్‌కుమార్ ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్లు సీఐ వివరించారు.

జగనన్న పాలన సామాజిక సాధికారతకు నిదర్శనం

మంత్రి కారుమూరు నాగేశ్వరరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కారుమూరి నాగేశ్వరరావు

అవనిగడ్డ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను గత పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేయగా, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, రాజకీయ రిజర్వేషన్ల ద్వారా తలెత్తుకునేలా చేశారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం పలువురు మంత్రులు, ఎంపీలతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బడుగు బలహీనవర్గాల పిల్లలకు ఇంగ్లిష్ మీడియం విద్య అందిస్తుంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వ్యతిరేకించడం దారుణమన్నారు. మన రాష్ట్రం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఐక్యరాజ్యసమితి వేదిక మీద అనర్గళంగా ఇంగ్లిష్‌లో మాట్లాడితే ఎంతో ముచ్చటేసిందన్నారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ సీఎం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారు అందుకుంటున్నారని దేశంలోనే ఇదొక సామాజిక సాధికారతకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నాలుగున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం ఆచరణలో అమలు చేసి చూపించిందన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

టీచర్స్ సర్టిఫికెట్ కోర్సుల ఫలితాలు విడుదల

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు (డ్రాయింగ్, హ్యాండ్లూమ్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ) కోర్సులకు సంబంధించి ఫలితాలను ప్రభుత్వ పరీక్షల విభాగం విడుదల చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక తెలిపారు. టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షకు సంబంధించిన ఫలితాలు వెలువడినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షకు ఎన్టీఆర్ జిల్లా నుంచి 2,691 మంది హాజరు కాగా, 1,733 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 64.40 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ నుంచి మెమోరాండమ్ మార్క్స్ లిస్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు. ఉత్తీర్ణులైనవారి సర్టిఫికెట్లు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి ప్రభుత్వ పరీక్షల కార్యాలయం నుంచి వచ్చిన వెంటనే అభ్యర్థులకు అందజేస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవం

తెనాలి టౌన్ : నందివెలుగులోని షిరిడిసాయిబాబా మందిరంలో గురువారం వార్షిక మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు సాయిబాబాకు కాకడ హారతితో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకుని అభిషేకాలు చేశారు. బాబావారి విశిష్ట, మహిమల గురించి ఆదిపూడి సాయిరామ్ భక్తులకు వివరించారు. హారతి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం బాబా వారిని ప్రత్యేక వాహనంపై ఉంచి సన్నాయి మేళాలు, కోలాటం, భజనలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మందిర వ్యవస్థాపకులు ఎం.వి.హరిప్రసాద్, కార్యదర్శి శ్రీవల్లి, ఉపాధ్యక్షురాలు పార్వతి, సర్వతి, రాజా, సుకుమార్, అశోక్, ఆధ్యాత్మిక భాగవతారిణి శారదా చలపతి, భక్తులు పాల్గొన్నారు.



సాయి మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

చందర్లపాడు ఎంపీపీ రాజీనామా



జెడ్పీ సీఈవోకు రాజీనామా పత్రం అందజేస్తున్న చందర్లపాడు ఎంపీపీ

చందర్లపాడు(నందిగామ టౌన్): అనారోగ్య కారణాల వల్ల తనపై ఉంచిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించలేకపోతుండటంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు చందర్లపాడు ఎంపీపీ వేల్పుల ఏసమ్మ పేర్కొన్నారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసుకు గురువారం ఆమె రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ సభ్యురాలిగా ఎన్నికయ్యానని చెప్పారు. ఆ తర్వాత శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ సహకారంతో ఎంపీటీసీ సభ్యులు ఎన్నుకోగా మండల పరిషత్ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గతేడాది నుంచి అనారోగ్యం పాలయ్యానని, ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స జరిగిందని వివరించారు. అప్పటి నుంచి బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహించలేకపోతున్నానన్నారు. తన అనారోగ్య సమస్యల దృష్ట్యా తన పదవికి రాజీనామా చేస్తున్నానని దీనిలో ఎవరి బలవంతం, ప్రోద్బలం లేదని, తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ఆమె వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెలకుదిటి శివనాగేశ్వరరావు ఉన్నారు.

ఆటో–బైక్ ఢీకొని ఇద్దరు దుర్మరణం

రెడ్డిగూడెం(తిరువూరు): ఆటో–బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం చెందారు. మండలంలోని ముందడుగు సమీపంలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఈశ్వరాజు(40), చిట్టూరి ఆదియ్య(65) మైలవరం వైపు నుంచి స్వగ్రామమైన రంగాపురం వస్తుండగా మార్గమధ్యంలోని ముందడుగు స్టేజీ సమీపంలో రెడ్డిగూడెం వైపు నుంచి మైలవరం వైపు వెళ్తున్న ఆటో బైకును ఢీకొంది. ఈ ఘటనలో ఈశ్వ రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ శ్రీను సంఘటన స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న ఆదియ్యను జీపులో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయాడు. వీరిద్దరి మృతితో రంగాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నాడని, ఆటోను రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు. పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

కృష్ణా తీరం..సుస్వరాల సాగరం

విజయవాడ నగరం సంగీత, సాహిత్యాల నిలయం. నగరానికి కొండంత అండగా ఇంద్రకీలాద్రి కాపు కాస్తూ ఉంటే, కృష్ణానది పరీవాహక ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తోంది. దీంతో తీర ప్రాంతం సుభిక్షంగా విలసిల్లుతూ వివిధ కళలకు పుట్టినిల్లుగా మారింది. ముఖ్యంగా శాస్త్రీయ సంగీతానికి కేరాఫ్ అడ్రస్ అయింది. కృష్ణవేణీ తరంగాల సవ్వడులకు పోటీగా సప్తస్వరాలు వినపడుతుంటాయి. సంగీతంలో లబ్ధప్రతిష్టులైన పలువురు సంగీత విద్వాంసులు ఈ నేలపై నడయాడారు. పలు సంగీత సంస్థలు ఏటా ఇక్కడ త్యాగరాజ స్వామి ఉత్సవాలు, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు, సుసర్ల దక్షిణామూర్తి, దండమూడి రామ్మోహనరావు, లంకా వెంకటేశ్వర్లు వంటి ప్రముఖుల సంగీత ఉత్సవాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో ప్రధానమైన శ్రీ సద్గురు సంగీత సభ గత 30 ఏళ్లుగా వార్షిక సంగీత మహోత్సవాలు నిర్వహిస్తూ దేశ విదేశాలలో తమ ప్రతిభను చాటుకుంటున్న విద్వాంసులతో కచేరీలు నిర్వహిస్తోంది.



విద్వాన్ రామకృష్ణమూర్తి కచేరి(ఫైల్)



సంగీత ఉత్సవాలకు హాజరైన విద్వాంసులు(ఫైల్)

- 4 నుంచి 30వ వార్షిక సంగీత మహోత్సవాలు
- 8 రోజుల పాటు నిర్వహణ
- విఖ్యాత విద్వాంసుల కచేరీలు
- శాస్త్రీయ సంగీతానికి పెద్దపీట

విజయవాడ కల్చరల్: శ్రీ సద్గురు సంగీత సభ 30 ఏళ్ల క్రితం నగరంలో ఊపిరి పోసుకుంది. శాస్త్రీయ సంగీతానికి పెద్దపీట వేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దక్షిణ భారత దేశంలో చెన్నై నగరంలో డిసెంబరు, జనవరి నెలల్లో సంగీత ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. లక్షలాది మంది సంగీత శ్రోతలు కార్యక్రమాలను విజయవంతం చేస్తారు. అక్కడ కచేరీ చేయడమంటే జన్మ సుకృతంగా భావిస్తారు. అదే స్థాయిలో నగరానికి చెందిన శ్రీ సద్గురు సంగీత సభ సంగీత సేవ చేస్తోందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈనెల 4 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు అత్యంత ప్రతిభావంతులైన విద్వాంసులతో దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాల వేదికగా ప్రతిరోజూ సాయంత్రం ఉత్సవాలు నిర్వహిస్తోంది.

కార్యక్రమాలు ఇలా...

- 4 వ తేదీ శనివారం అశ్వత్థ నారాయణన్ గాత్రం,
- 5 వ తేదీ ఆదివారం అనహిత, అపూర్వ గాత్ర యుగళం
- 6 తేదీ సోమవారం యు.రాజేష్ మాండలిన్
- 7 వ తేదీ అమృత వెంకటేష్ గాత్రం
- 8 వ తేదీ విష్ణుభొట్ల సోదరీమణుల కచేరీ,
- 9 వ తేదీ ఏజే నందిని గాత్రం
- 10 వ తేదీ హైదరాబాద్ సోదరులు డి.రాఘవాచారి,డి.శేషాచారిల గాత్ర సంగీతం
- 11 వ తేదీ సంగీత విద్వన్‌మణి సుమతీ రామ్మోహనరావుకు సంగీత విద్వన్‌మణి బిరుదు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ బృందం భక్త ప్రహ్లాద కూచిపూడి యక్షగానం

శాస్త్రీయ సంగీతానికి పెద్దపీట



శ్రీ సద్గురు సంగీత సభ నిర్వహించే సంగీత ఉత్సవాలలో కర్నాటక సంగీతానికి పెద్దపీట వేస్తూ 30 ఏళ్లుగా కచేరీలు నిర్వహిస్తున్నాం. చెన్నైలో ఏటా జరిగే ఉత్సవాలకు దీటుగా ఇక్కడ కచేరీలు ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ జరిగే సంగీత సభలకు వందల సంఖ్యలో విద్వాంసులు హాజరవుతున్నారు.

–పోపూరి గౌరీనాథ్, శ్రీ సద్గురు సంగీత సభ ప్రధాన కార్యదర్శి

నేటి తరానికి తెలియజేసే ప్రయత్నమే...

ఆధునిక యుగంలో చాలామంది ఇతర సంగీతం పట్ల మక్కువ చూపిస్తున్నారు. శాస్త్రీయ సంగీతం సర్వ, సాహిత్య సమ్మేళనం. దాని విలువలను నేటి తరానికి అందించే ప్రయత్నమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. పేద కళాకారులతో పాటు, ఆర్థికంగా వెనుకపడిన కళాకారులకు ఏటా సహాయం అందిస్తున్నాం.

–బీమీఎస్ ప్రకాష్, శ్రీ సద్గురు సంగీత సభ అధ్యక్షుడు

పారదర్శకంగా పరిష్కారం

- ఈ–క్రాప్ ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ సభల నిర్వహణ
- రైతుల నుంచి వచ్చిన 5,383 అభ్యంతరాలకు 5,379 పరిష్కారం
- మరో 4 అభ్యంతరాల్లో సాంకేతిక సమస్యలతో పెండింగ్
- రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు



పెడన మండలం పెనుమల్లిలో ఈ–క్రాప్ నమోదు చేస్తున్న వీఏఏ(ఫైల్)

పెడన: కృష్ణా జిల్లాలో ఈ–క్రాప్, ఈ–కేవైసీల ప్రక్రియ పూర్తికావడంతో చివరిగా రైతులకు మరో అవకాశం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ–కేవేసీ చేసుకోని వారితోపాటు రైతుల నుంచి అభ్యంతరాలను తీసుకునేందుకు వ్యవసాయశాఖాధికారులు ఆర్‌బీకేలు ద్వారా గ్రామ సభలను నిర్వహించింది. ఈ–క్రాప్, ఈ–కేవైసీ ముసాయిదా జాబితాలను ప్రదర్శించి వాటిల్లో ఏమైనా అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా తీసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు అక్టోబర్ 26 నుంచి 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహించింది. అత్యధికంగా మొవ్వ మండలం నుంచి 807 అభ్యంతరాలు రాగా, అవనిగడ్డ నుంచి 31 మంది రైతుల నుంచి అభ్యంతరాలు లిఖితపూర్వకంగా అందజేశారు. కృత్తివెన్ను మండలం నుంచి అభ్యంతరాలు ఏమీ రాలేదు. రైతులు తెలిపిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న వ్యవసాయశాఖాధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. 5,383 అర్జీలకు 5,379 పరిష్కరించారు. మిగిలిన నాలుగు అభ్యంతరాలకు సంబంధించి సాంకేతిక సమస్యలతో పెండింగ్‌లో ఉన్నాయి.

4,13,423 ఎకరాలకు ఈ–క్రాప్ పూర్తి..

ఖరీఫ్–2023కి సంబంధించి సెప్టెంబర్‌లో వ్యవసాయశాఖ ఈ–క్రాప్ పూర్తి చేసింది. జిల్లా వ్యాప్తంగా 1,76,393 మంది రైతులుంటే వీరికి సంబంధించి 5,17,393 ఎకరాలున్నాయి. వీటిల్లో ఈ–క్రాప్ 4,13,423 ఎకరాలలో పూర్తి చేశారు. మరో 1.03లక్షల ఎకరాలకు సంబంధించి రైతులు ఈ–క్రాప్ చేయించుకోవడానికి ముందుకు రాలేదు. అలాగే కొందరు రైతులు చనిపోయిన వారు కూడా ఉండటంతో పంట మాత్రం ఈ–క్రాప్ అయిందే తప్ప సదరు రైతు లేకపోవడంతో ఈ–కేవైసీ కాలేదు. అలా చాలా మంది ఈ–కేవైసీలు పెండింగ్‌లో ఉన్నాయి.

1,62,169 మందికి ఈ–కేవైసీ పూర్తి..

జిల్లా వ్యాప్తంగా 4,13,423 ఎకరాలను ఈ–క్రాప్ చేయించుకున్న రైతులు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించుకోవాల్సిందేనని పేర్కొనడంతో 1,62,169 మంది రైతులు తమకు సంబంధించిన 3,98,564 ఎకరాలను ఈ–కేవైసీ చేయించుకున్నారు.

తుది జాబితాలకు కసరత్తు..



ఈ–క్రాప్, ఈ–కేవైసీలకు సంబంధించి తుది జాబితాలను సిద్ధం చేయడానికి గ్రామసభలను నిర్వహించాం. ఆర్‌బీకేలలో ముసాయిదా జాబితాలను ప్రదర్శించి వాటిల్లో ఏమైనా తప్పులు, అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా తీసుకున్నాం. ఈ–క్రాప్, ఈ–కేవైసీలు చేయించుకోవాలని ప్రతి గ్రామంలో వలంటీర్ల ద్వారా, వీఏఏలు సమాచారం ఇచ్చారు. చివరిగా గ్రామసభలు ద్వారా అభ్యంతరాలను తీసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరించాం. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తాం.

– పద్మావతి, వ్యవసాయశాఖ అధికారి, కృష్ణా జిల్లా

నేటి నుంచి అంతర్ రాష్ట్ర సాహిత్యం, సాంస్కృతిక పోటీలు

గన్నవరం: స్థానిక వీఎస్ సెయింట్‌జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో 4 రోజుల పాటు జరిగే మౌంట్ ఫోర్ట్ విద్యాసంస్థల 23వ అంతర్ రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక పోటీలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 6వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో హైదరాబాద్, పూణే ప్రావిన్స్ పరిధిలోని 5 రాష్ట్రాల్లో ఉన్న 27 మౌంట్‌ఫోర్ట్ స్కూల్స్‌కు చెందిన 700 మంది విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్ తెలిపారు. సాహిత్య విభాగంలో 33 అంశాలు, సాంస్కృతిక విభాగంలో 16 అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. జిల్లా ఎస్పీ పి. జాషువా ముఖ్య అతిథిగా, సీబీఎస్ఈ ప్రాంతీయ సంచాలకుడు శేఖర్‌చంద్ర గౌరవ అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ పోటీల నిమిత్తం పాఠశాలలో ఏర్పాటు చేసిన తాజ్‌మహల్ సెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తాజ్‌మహల్ సెట్


సాక్షి పల్నాడు

శుక్రవారం ၊ 3 ၊ నవంబర్ ၊ 2023



గంగమ్మ తల్లీ కరుణించమ్మా

ప్రత్తిపాడు: గంగమ్మ తల్లీ.. కరుణించమ్మా.. వానలు కురిపించమ్మా అంటూ ప్రత్తిపాడు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం బిందెలతో నీటిని గంగమ్మ తల్లికి పోశారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్(దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 4808 క్యూసెక్కులు విడుదల చేశారు. బ్యాంక్ కెనాల్‌కు 1206 క్యూసెక్కులు విడుదల చేశారు.



రేణుక అమ్మవారికి ప్రత్యేక పూజలు

యడ్లపాడు: లింగారావుపాలెంలోని రేణుకమ్మ ఆలయంలో ఏర్పాటుచేయనున్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలోకం ఇంటి పేరిట కొనసాగుతున్నాయి.

న్యూస్‌రీల్

సజావుగా పింఛన్ల పంపిణీ



నెహ్రూనగర్: వైఎస్సార్ పెన్షన్ కానుకను గుంటూరు జిల్లాలో గురువారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వలంటీర్లు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో 2,60,244మంది లబ్ధిదారులు ఉండగా వారి కోసం ప్రభుత్వం రూ.71.55 కోట్లు కేటాయించింది. గురువారం సాయంత్రానికి 2,30,654 మంది లబ్ధిదారులకు రూ.63.41 కోట్లు నగదు అందజేశారు.

జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల



ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైకాలజీ విభాగం, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా యూత్ మెంటల్ హెల్త్ అనే అంశంపై జాతీయ సదస్సు 2024 ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సదస్సు బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ప్రొఫెసర్ కే. మధుబాబు ప్రొఫెసర్ కే.సునీత, స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈద శామ్యూల్ రెడ్డి, సైకాలజీ విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ విమల, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ట్రైనర్స్ ప్రోగ్రాం


గుంటూరు ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ప్రోగ్రాం చేపడుతున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో అర్హత, అనుభవం గల వారికి 10 రోజుల పాటు శిక్షణ కల్పించి, సర్టిఫికేషన్ పూర్తి చేసిన అభ్యర్థులను ఏపీ ఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్, స్కిల్ కాలేజీల్లో ట్రైనర్లుగా తీసుకుంటామని తెలిపారు. ఉత్సాహవంతులైన అభ్యర్థులు రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం తమ ప్రతినిధి ప్రసన్నకుమార్‌ను 9700604949 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు విద్యార్థులను సిద్ధం చేయాలి



గుంటూరు ఎడ్యుకేషన్ : రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి–జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన గుంటూరులోని జిల్లా పరీక్షా భవన్‌లో నిర్వహిస్తున్న 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శనకు విద్యార్థులను సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ పేర్కొన్నారు. గురువారం డీఈవో కార్యాలయంలో సైన్స్ కాంగ్రెస్ పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం అనే ప్రధానాంశంపై సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించేలా సైన్స్ ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం వహించాలని అన్నారు. ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తారని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా ప్రాజెక్టులు వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. వివరాలకు జిల్లా సైన్స్ కో–ఆర్డినేటర్ షేక్ గౌసుల్ మీరా 78428 69407 ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఏ.రవికుమార్, అకడమిక్ కో–ఆర్డినేటర్ ఎం .అప్పారావు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 524.90 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 27,342, ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 843.40 అడుగుల వద్ద ఉంది.

పేదల హృదయాలపై సంక్షేమ సంతకం

నేడు మాచర్లలో వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మంత్రులు, ముఖ్యనేతలు రాక
- పట్టణంలో పాదయాత్ర అనంతరం భారీ బహిరంగ సభ
- ఏర్పాట్లు పూర్తి చేసిన శ్రేణులు
- యాత్రను విజయవంతం చేద్దాం: పీఆర్‌కే సోదరుల పిలుపు



సామాజిక సాధికార యాత్ర బస్సు(ఫైల్)

సాక్షి, నరసరావుపేట: దేశంలో మరెక్కడా లేనివిధంగా బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మేలు చేస్తోంది. గతంలో సామాజిక న్యాయం, రాజ్యాధికారం వంటి మాటలు పాలకులు గొప్పగా చెప్పుకునేందు ఉపయోగపడేవి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్న రకాల ప్రాధాన్యతనిచ్చి సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపారు. జగనన్న ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన మేలు, పథకాల అమలుతో చేకూరిన లబ్ధిని చెప్పుకునేందుకు, సమాజంలో అణగారిన వర్గాలకు లభించిన గౌరవ మర్యాదలను వివరించేందుకు వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర శుక్రవారం పల్నాడు జిల్లాలోని మాచర్లలో జరగనుంది. సాయంత్రం 7 గంటలకు పార్క్ సెంటర్‌లో భారీ బహిరంగసభ నిర్వహించనున్నారు. యాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు గురువారం పరిశీలించారు. యాత్ర విజయవంతం అయ్యేలా పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించారు.

నాడు అవమానం... నేడు అందలం

రాజకీయపార్టీలు బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలను గతంలో పల్లకీ మోసే బోయిలుగా మిగిల్చారు. పాలన, పదవులు, సంక్షేమంలో అరకొర ప్రాధాన్యం దక్కేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రను తిరగరాశారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ వారిని గుండెల్లో పెట్టుకుంటూ సమున్నత గౌరవమిచ్చారు. ఆర్థికంగా, సామాజికంగా ఆయా వర్గాలు బలపడేలా ప్రోత్సహించారు. సిఫార్సులతో నిమిత్తం లేకుండా అర్హతే ప్రామాణికంగా పేదల ఇంటి ముంగిటకే సంక్షేమం వచ్చి వాలుతోంది. గతంలో ఓటు బ్యాంక్ రాజకీయాలకే పరిమితమైన టీడీపీ ఎన్నికల వేళ హామీలు ఇస్తుండగా, మరోవైపు పేదల సామాజిక, ఆర్థిక స్థాయి పెంచిన వైఎస్సార్ సీపీ నేడు ప్రజల ముందుకు సామాజిక సాధికార యాత్ర పేరిట బస్సు యాత్ర నిర్వహిస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇచ్చిన మూడు మంత్రి పదవుల్లో ఓ ఎస్సీ, ఓ బీసీ మహిళ ఉండటం విశేషం. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎస్సీ మహిళకు అవకాశం ఇవ్వడం ద్వారా బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ప్రోత్సాహం కలిగించారు. నామినేటెడ్ పదవుల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ చేస్తూ చట్టం చేయడంతో పాటు, అంతకుమించి పదవులు ఇచ్చి వైఎస్సార్ సీపీ నిబద్ధతను రాజకీయ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. గతంలో ఎన్నడూ వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన దాఖలులేవు, అయితే గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం ని శాసనమండలికి పంపి తొలిసారి ఆ వర్గానికి అవకాశం ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుంది. పల్నాడుకు చెందిన మరో బీసీ నేత జంగా కృష్ణమూర్తికి ఎమ్మెల్సీ ఇవ్వడంతోపాటు ప్రభుత్వ విప్‌గా సముచిత స్థానం కల్పించారు. అదే విధంగా కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్‌ల పదవుల్లో జిల్లాలోని బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యత దక్కిన విషయం తెలిసిందే.



మాచర్ల పట్టణంలో బహిరంగ సభ జరిగే ప్రాంతం

యాత్ర సాగనుందిలా....

- సాయంత్రం 4 గంటలకు రెంటచింతల గ్రామం నుంచి 'సామాజిక సాధికార యాత్ర మొదలు కానుంది. వందలాది బైక్‌లతో ర్యాలీగా మాచర్ల పట్టణానికి యాత్ర సాగనుంది.
- సాయంత్రం 6 గంటలకు మాచర్ల పట్టణ శివారు గుంటూరు రోడ్డులోని మహాలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ నుంచి పార్క్ సెంటర్ వరకు పాదయాత్ర
- సాయంత్రం 7 గంటలకు మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ జరగనుంది.

యాత్రను జయప్రదం చేద్దాం...



దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మేలు చేసింది. ఆయా సామాజిక వర్గాలకు పదవులిచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా ప్రాధాన్యతనిచ్చారు. నాలుగున్నరేళ్లుగా చేసిన మేలును ప్రజలకు వివరించేందుకు పార్టీ నిర్వహిస్తున్న యాత్రను జయప్రదం చేద్దాం. ప్రతి ఒక్కరూ యాత్రలో భాగం కావాలి.

– పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు

జగనన్న చేసిన మేలు వివరించేందుకే...



చరిత్రలో ఎక్కడ, ఎన్నడూ లేనివిధంగా సామాజిక న్యాయం, సాధికారత చూపిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. రాజకీయంగా, ఆర్థికంగా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు జగనన్న ఎంతో ప్రోత్సాహం అందించారు. ఆయా మేలును ప్రజలకు వివరించేందుకే ఈ సామాజిక సాధికార యాత్ర. యాత్రను అన్ని వర్గాల ప్రజలను పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

– పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్

దుర్గమ్మ దసరా ఆదాయం రూ. 14.71 కోట్లు



మాట్లాడుతున్న చైర్మన్ కర్నాటి రాంబాబు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించామని చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో కేఎస్ రామారావు తెలిపారు. దసరా ఉత్సవాలను దిగ్విజయంగా ముగిసిన నేపథ్యంలో చైర్మన్, ఈవోలు సంయుక్తంగా గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేశామన్నారు. ముఖ్యంగా ఈ ఏడాదిచేసిన ఏర్పాట్లతో భక్తులకు అతి తక్కువ సమయంలోనే చక్కటి దర్శనాన్ని కల్పించామన్నారు. నిరంతరం పోలీసు, రెవెన్యూ, దేవదాయ శాఖ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అవసరమైన మార్పులు, సూచనలు చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిరంతరం భక్తులు, భవానీలకు అన్న ప్రసాదం, అల్పాహారం అందజేశామని చెప్పారు. సుమారు 5 లక్షల మందికి అన్న ప్రసాదం అందజేశామని, రికార్డుస్థాయిలో 25 లక్షలు పైబడి లడ్డూ ప్రసాదాలను విక్రయించామని చెప్పారు. దసరా ఉత్సవాలు 9రోజులు నిర్వహించినప్పటికీ మరో ఆరు రోజులపాటు భవానీల తాకిడి కనిపించిందన్నారు. 3,400 మంది పోలీసు సిబ్బందితో భద్రతను పర్యవేక్షించారన్నారు.

15 లక్షల మంది భక్తులు..

ఉత్సవాలలో టికెట్లు, పూజలు, హుండీల ద్వారా రూ.14.71 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. ఇక ఖర్చుల విషయానికి వస్తే సుమారు ఇంజినీరింగ్ వర్కులకే రూ.7.5 కోట్ల మేర ఖర్చు అయిందన్నారు. ఉత్సవాలలో మొత్తంగా 15 లక్షల మంది విచ్చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజులలో భవానీ దీక్షలకు చక్కటి ఏర్పాట్లు చేయడంతోపాటు భక్తులు, భవానీలందరికీ అమ్మవారి దర్శనం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

అతివల 'ఉన్నతి'కి శ్రీకారం



–ఈ ఫొటోలోని కేతావత్ ప్రశాంతిది మాచర్లలోని కుగ్రామం చింతలతండా. 90సెంట్ల భూమి ఉంటే ఐదెకరాలు కౌలు సాగు చేశారు. వర్షాభావం, బోర్లు వేసినా ఫలితం లేక పంటలు దెబ్బతిని రూ.8 లక్షలు నష్టపోయారు. కూలీ పనులకు వెళ్లినా అప్పు తీర్చే మార్గం కనిపించలేదు. ఆమె భర్త రణకేష్‌నాయక్ ఆటోడ్రైవర్. ఇద్దరూ కలిసి ఆటోలు నడుపుదామని ఒప్పించి డ్రైవింగ్ నేర్చుకుంది. పల్లెటూరులో బాడుగలు పెద్దగా లేకపోవడం, రాత్రివేళ భద్రత దృష్ట్యా గుంటూరు వచ్చి ఇద్దరం అద్దె ఆటోలు నడుతున్నారు. సొంత ఆటో ఉంటే అద్దెలు మిగులుతాయని ఉన్నతి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. వడ్డీ కూడా లేనందున ఆ డబ్బుల్ని కిస్తీలకు కట్టి హాయిగా తీర్చుకుంటాం. గ్రామీణ ఎస్సీ, ఎస్టీ మహిళలకు సొంత అన్నలా భరోసా నిస్తున్న జగన్‌కు అండగా నిలుస్తామని ఆమె అంటున్నారు...



–ఈ ఫొటోలోని జిడుగు సుస్మితది పిడుగురాళ్ల మండలం పెద అగ్రహారం గ్రామం. ఆమెకు ఆరేళ్ల కిందట ఆదాంతో పెళ్లయింది. ఆదాం వాటర్ డబ్బాల్ని తరలించే ట్రాలీ ఆటో డ్రైవర్. ఖాళీ సమయంలో సుస్మిత డ్రైవింగ్ నేర్చుకుంది. సొంత ఆటో కొనుగోలు చేసే శక్తి లేక మిన్నకుండిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతి పథకం ద్వారా ఆటో ఇస్తుండడంతో ఆమెలో ఆశలు చిగురించాయి. పథకాన్ని దరఖాస్తు చేసుకుంది. వడ్డీ లేనందున తీసుకున్న అప్పు తీర్చడం పెద్ద కష్టమేమీకాదని పేర్కొంది. మహిళల అభ్యున్నతికి ఆర్థిక తోడ్పాటు అందించే ఇటువంటి పథకాలు ప్రవేశపెడుతున్న జగనన్నకు అతివలంతా రుణపడి ఉంటారని చెప్పింది.

- వడ్డీలేని రుణాలతో ఆటోలు
- తొలివిడతగా రాష్ట్రంలో 220 ఆటో రిక్షాలు ఇచ్చేలా ప్రణాళిక
- ఈ ఏడాది డిసెంబర్‌లో ఎస్సీ, ఎస్టీ మహిళలకు పంపిణీకి చర్యలు
- సెర్ప్ ద్వారా మూడేళ్లలో 28 మందికి అందించేలా జిల్లా లక్ష్యం

యడ్లపాడు: కుటుంబ ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించేందుకు ఆటో స్టీరింగ్‌ను పట్టుకున్న అతివలకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'ఉన్నతి– మహిళా శక్తి' పేరిట కొత్త పథకాన్ని రూపొందించింది. నాలుగేళ్ల కాలంలో వడ్డీ లేకుండా చెల్లించేలా రూ.3లక్షల విలువైన రుణాల్ని అందించనున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఈ పథకం ఆసరా కానున్నది.

ఈ ఏడాది నుంచే అమలు

2023–24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ ఈ పథకాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక చేసింది. తొలిదశలో జిల్లాకు తొమ్మిది మంది లబ్ధిదారులు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 220 మందికి ఆటో రిక్షాలను ఈ ఏడాది డిసెంబర్‌లో పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా పల్నాడు జిల్లాలో వచ్చే మూడేళ్లలో 28 ఆటోలను మహిళలకు ఇచ్చేలా అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకోగా వీరిలో 19మంది ఎస్సీలు, తొమ్మిది మంది ఎస్టీలు ఉన్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో

సంవత్సరం	రుణ లక్ష్యం	ఎస్సీలు	ఎస్టీలు
2023–24	9	6	3
2024–25	10	7	3
2025–26	9	6	3
మొత్తం	28	19	9

ఈ పథకానికి నలుగురు మహిళలను ఎంపిక చేసి గ్రౌండింగ్ పనుల్ని చేస్తున్నారు. డిసెంబరు ఆరో తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వీరు ఆటోలను అందుకోనున్నారు.

పథకం పొందాలంటే...

- గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీలకు చెందిన డ్వాక్రా సంఘం సభ్యులై ఉండాలి.
- 20–45 మధ్య వయస్సుతో డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఎల్ఎల్ఆర్ ఉండాలి.
- ఉన్నతిలో ఎలాంటి బకాయి ఉండరాదు.
- ప్యాసింజర్, ట్రాలీ పెట్రోలు, డీసెల్, గ్యాస్, ఏ కంపెనీ అనేది లబ్ధిదారులే ఎంపిక చేసుకోవాలి.
- ఆమె పేరిటే రిజిస్ట్రేషన్ చేస్తారు.
- ఆటో కొనుగోలు సమయంలో 10శాతం వాటా ధనాన్ని తమ గ్రూపునకు జమచేయాలి.
- ఆటో నడుపుతున్న నిమిషం నిడివి వీడియోతో సహా సమర్పించాలి.
- వాహనం, యజమాని ఇద్దరి పేరిట బీమా చేయాలి. సదరు ఖర్చు వారే భరించాలి.
- 48 నెలల్లో వడ్డీలేని రుణం చెల్లించాలి. అప్పటి వరకు ఆటోను రీసేల్ చేయరాదు.
- వరుసగా మూడు వాయిదాలు చెల్లించకుంటే సమాఖ్య ఆటోను స్వాధీనం చేసుకుంటుంది. అప్పు పూర్తిగా తీరాకనే ఆటో రెండు తాళాన్ని ఇస్తారు.

ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలి



ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కనీసం నెలకు రూ.40 ఆదాయంతో వివిధ జీవనోపాధులు ఎంచుకోవాలి. వడ్డీలేని రుణాలు కాబట్టి సభ్యులకు ఎలాంటి నష్టం వచ్చే అవకాశం లేదు. లబ్ధిదారులకు ప్రత్యేకించి బీమా సౌకర్యం ఉంది. ఆటో రిక్షాలు ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్రస్థాయి అధికారుల కమిటీయే ప్రముఖ కంపెనీలైన మహీంద్ర, బజాజ్, అప్పీ మొదలైన డీలర్లతో మాట్లాడి వీలైనంత తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇవ్వడం జరుగుతుంది. అర్హత ఉన్న ఎంతమందికైనా రుణం పొందే అవకాశం ఉంది. ఆయా సామాజికవర్గ మహిళలు దీనిని తప్పక సద్వినియోగం చేసుకోవాలి.

–ఆరెమండ జగ్జీవన్‌రావు, జిల్లా కోఆర్డినేటర్(ఉన్నతి పథకం)

మహిళలను ఆర్థిక శక్తిమంతుల్ని చేసే పథకం

మాది రేమిడిచర్ల గ్రామం. మా ఊరి జనం ప్రతి పనికి వినుకొండ వెళ్లాలి. గ్రామంలో 30 పొదుపు సంఘాలున్నాయి. ప్రయాణమంటే ఆటో లేనిది పనికాదు. కాబట్టి ఉన్నతి ద్వారా తీసుకునే ఆటోను వీటికి ఉపయోగించాలనుకున్నా. దీంతో గ్రామ మహిళల సమస్య తీరి ఆదాయం కూడా వస్తుంది. మహిళల్ని మరింత శక్తివంతుల్ని చేసే ఈపథకం పెట్టినందుకు జగనన్నకు థ్యాంక్స్.

–ఉల్లిగడ్డల తిరుపతమ్మ, బొల్లాపల్లి

సమగ్ర సర్వేను సమర్థంగా నిర్వహించండి

రీ సర్వే ప్రాజెక్టు రాష్ట్ర అధికారి బి.సుబ్బారావు

పిడుగురాళ్ల: రీ సర్వేను సమర్థంగా పూర్తి చేయాలని రీ సర్వే ప్రాజెక్టు రాష్ట్ర అధికారి బి.సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సచివాలయ సిబ్బంది, సర్వే బృందంతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల మున్సిపల్ పరిధిలో ఉన్న కమర్షియల్, అగ్రికల్చర్ భూమికి సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో రీ సర్వేకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అడిషనల్ డైరెక్టర్ ప్రభాకర్, కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న రీ సర్వే ప్రాజెక్టు రాష్ట్ర అధికారి బి.సుబ్బారావు

గుంటూరు-నంద్యాల మధ్య డబ్లింగ్ పనులు పూర్తి

- నేడు నరసరావుపేట–మునుమాక మార్గంలో సీఆర్ఎస్ టెస్టు
- పనులను పరిశీలించిన డీఆర్ఎం రామకృష్ణ



పనులు పరిశీలిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ

నరసరావుపేట: గుంటూరు–నంద్యాల మార్గంలో జగ్గంబొట్ల కృష్ణాపురం వరకు 176 కిలోమీటర్ల రైల్వే డబ్లింగ్ పనులు పూర్తయ్యాయని డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ వెల్లడించారు. గురువారం ఆయన నరసరావుపేట రైల్వేస్టేషన్‌కు చేరుకొని ట్రాక్‌పై జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. కాంట్రాక్టర్, రైల్వే ఇంజినీరు, రైల్వే ట్రాక్ ఇన్‌స్పెక్టర్‌లతో మాట్లాడారు. అనంతరం డీఆర్ఎం సాక్షితో మాట్లాడుతూ సాతులూరు నుంచి వయా నరసరావుపేట మీదుగా మునుమాక మధ్య 19 కిలోమీటర్ల డబ్లింగ్ పనులు పూర్తయ్యాయని, శుక్రవారం కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ(సీఆర్ఎస్) పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఈ మార్గంలో మేజర్ పనులు నరసరావుపేటలోనే జరుగుతున్నాయన్నారు. మోటా ట్రాలింగ్ ఇన్‌స్పెక్షన్‌ను స్పీడు ట్రైల్ చేస్తామన్నారు. విద్యుత్ కనెక్షన్ టెస్టు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ మార్గంలో నూతన రైల్వే లైనుపై 120 కిలోమీటర్ల వేగంతో రైలు నడిపిస్తామన్నారు. నరసరావుపేట రైల్వేస్టేషన్‌లో గతంలో రెండే ప్యాసింజర్ లైన్లు ఉండేవని ఇప్పుడు వాటికి అదనంగా మరో రెండు లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గూడ్స్ కార్యకలాపాలు సాతులూరు స్టేషన్‌కు మార్చామన్నారు. రాబోయే రోజుల్లో నరసరావుపేట రైల్వేస్టేషన్ వాణిజ్యపరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. నరసరావుపేట స్టేషన్‌ను అమృత పథకం కింద వచ్చే ఏడాది జూన్ లోపు ఆధునికీకరించనున్నామని తెలిపారు. డిసెంబరులో జగ్గంబొట్ల నుంచి గిద్దలూరు వరకు 25 కిలోమీటర్ల పనులు పూర్తిచేస్తామన్నారు. మార్చి లోపు దిగువమెట్ట వరకు మరో 25 కిలోమీటర్ల లైను పూర్తవుతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ మార్గంలో దిగువ మెట్ట నుంచి నంద్యాల స్టేషన్ వరకు 40కిలోమీటర్లు మినహా మిగతా మొత్తం పనులు పూర్తవుతాయన్నారు. ఆ మార్గంలో రెండు టన్నెల్స్ ఉండటం వలన పనులు ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. దిగువ మెట్ట నుంచి నంద్యాల వరకు డబ్లింగ్ పనులు పూర్తయితే అదనపు రైళ్లు నడిపేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. గుంటూరు నుంచి మార్కాపురం వరకు ఒక ప్యాసింజర్ రైలు త్వరలో ప్రారంభమౌతుందన్నారు. ఈ మార్గంలో గూడ్స్ రైళ్లు బాగా తిరిగే అవకాశం ఉన్నందున రైల్వేకు బాగా ఆదాయం వచ్చే అవకాశం ఏర్పడుతుందన్నారు. డీఆర్ఎంకు ఆర్‌పీఎఫ్ సీఐ తిరుపతిరావు, ఏఎస్ఐ షేక్ సుభాని బందోబస్తు నిర్వహించారు.

కళాకారులకు సంతృప్తి కలిగించేది పురస్కారాలే...

డాక్టర్ వైఎస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ పురస్కార గ్రహీతలు కాలేషాబీ, మహబూబ్ సుభాని



సన్మానం అందుకుంటున్న నాదస్వర విద్వాంసులు కాలేషాబీ, మహబూబ్ సుభాని దంపతులు

చిలకలూరిపేట: కళాకారులకు గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిపెట్టేది పురస్కారాలేనని.. డాక్టర్ వైఎస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు ఎంతో సంతృప్తి కలిగించిందని అవార్డు గ్రహీతలు, నాదస్వర విద్వాంసులు కాలేషాబీ, షేక్ మహబూబ్ సుభాని దంపతులు తెలిపారు. అవార్డు స్వీకరించిన కాలేషాబీ, మహబూబ్ సుభాని దంపతులకు పట్టణంలోని ఎన్‌టీఆర్ కాలనీలో ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సన్మానించారు. ముందుగా ఆలయంలో పూజలు నిర్వహించారు. షేక్ మహబూబ్ సుబాని మాట్లాడుతూ జీవితంలో ఎన్నో అవార్డులు స్వీకరించినప్పటికీ పద్మశ్రీ, డాక్టర్ వైఎస్సార్ లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డులు ఎంతో సంతృప్తినిచ్చాయని తెలిపారు. చిలకలూరిపేటతో తమ అనుబంధం విడదీయరానిదని చెప్పారు. చిలకలూరిపేటకు చెందిన ప్రఖ్యాత నాదస్వర విద్వాంసుడు, తమ తాతగారైన షేక్ చినపీరు సాహెబ్ వద్ద విద్య నభ్యసించినట్లు తెలిపారు. బాల్య స్నేహితులు, శ్రేయోభిలాషులు ఇక్కడే ఉన్నారని, వారి మధ్య సన్మానం పొందటం ఎంతో ఆనందం కలిగించిందని సంతృప్తి వ్యక్తం చేశారు. తమ తాతగారి పేరున చిలకలూరిపేటలో చినపీరు సాహెబ్ వీధి ఉందని, ఆయన వారసత్వంగా వచ్చిన ఇల్లు తమకు ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్ఏ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ వైఎస్సార్ లైఫ్ ఎచీవ్‌మెంట్ ఆవార్డు అందుకున్న క్షణాలు తమ జీవితాల్లో ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. మహబూబ్ సుభాని దంపతులతోపాటు వారి కుమారుడు నాదస్వర విద్వాంసుడు ఫిరోజ్‌బాబును కూడా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాదస్వర కచేరి అలరించింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సీహెచ్. విజయకుమార్, డాక్టర్ గట్టు రంగారావు, గట్టు సరోజిని, ధూళిపాళ లక్ష్మీకాంతారావు, వైఎస్సార్ సీపీ నాయకులు విడదల గోపీనాథ్, విడదల కమలేంద్ర, సింగారెడ్డి కోటిరెడ్డి, నాదెండ్ల జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాత గొడవల నేపథ్యంలో ఘర్షణ

కంచికచర్ల: ఏడాది క్రితం ఓ యువతి విషయంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవ నేపథ్యంలో మరోసారి ఘర్షణకు దారితీసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నందిగామ రూరల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్ కథనం మేరకు డిగ్రీ పూర్తిచేసిన కంచికచర్లకు చెందిన కె.శ్యామ్‌కుమార్, అవినాష్ అనే యువకుడు వరసకు అన్నదమ్ములు. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన హరీష్ కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తిచేశాడు. ఏడాది కిందట అవినాష్, హరీష్ ఇద్దరూ ఒకే అమ్మాయిని ప్రేమించారు. ఆ అమ్మాయి హరీష్‌తో చనువుగా ఉంటుండటంతో జీర్ణించుకోలేని అవినాష్ ఆ విషయాన్ని తన సోదరుడు శ్యామ్‌కుమార్‌తో చెప్పాడు. వారిద్దరూ కలసి హరీష్‌ను చితకబాదారు. ఆ సమయంలో హరీష్ ఒక్కడే అవడంతో వారినేమీ చేయలేక మిన్నకుండిపోయాడు. ఇదిలావుండగా మంగళవారం కళాశాలలో బీటెక్ సర్టిఫికెట్లు తీసుకుని వెళ్లేందుకు హరీష్ వినుకొండ నుంచి కంచికచర్ల వచ్చాడు. నలుగురు స్నేహితులతో కలసి కంచికచర్లలోని ఓ స్నేహితుడి కారును తీసుకున్న హరీష్, ఆ కారులో శ్యామ్‌కుమార్‌ను ఎక్కించుకున్నాడు. విజయవాడ వరకు తీసుకువెళ్లి మిగతా నలుగురితో కలిసి శ్యామ్‌కుమార్‌ను చితకబాదాడు. ఆ తర్వాత కారును శ్యామ్‌కుమార్‌కు ఇచ్చి, కంచికచర్లలో అప్పగించమని చెప్పి హరీష్ తన స్నేహితులతో కలసి వినుకొండ వెళ్లిపోయాడు. శ్యామ్‌కుమార్ కారును కంచికచర్ల తీసుకువచ్చి కారు యజమానికి అప్పగించాడు. తనపై హరీష్ దాడి చేసిన విషయం కంచికచర్ల పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఫిర్యాదు చేశాడు. శ్యామ్‌కుమార్ ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్లు సీఐ వివరించారు.

రేపు విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో ఈనెల 4వ తేదీ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం మార్టూరు మండలశాఖ అధ్యక్షుడు షేక్ కమాలుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సమావేశం హాలులో నిర్వహించనున్న కార్యక్రమంలో ఇటీవల నూతనంగా ఎన్నుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని, మార్టూరు మండల శాఖ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీలో చేరిన బీసీ నేత సింగరయ్య యాదవ్



జంగాల సింగరయ్య యాదవ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: బీసీ సంఘం నేత దాచేపల్లికి చెందిన జంగాల సింగరయ్య యాదవ్ గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సింగరయ్య యాదవ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గత కొన్ని ఎన్నికల్లో బీసీ సంఘాల అభ్యర్థిగా సింగరయ్య యాదవ్ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా, గురజాల నియోజకవర్గం స్వతంత్ర్య అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేశారు. సింగరయ్యయాదవ్ వైఎస్సార్ సీపీలో చేరటం వలన పార్టీ మరింతగా బలోపేతం అయ్యిందని, సింగరయ్య యాదవ్ సేవలను పూర్తిస్థాయిలో పార్టీ వినియోగించుకుంటుందని ఎమ్మెల్యే కాసు చెప్పారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం, కాసు మహేష్‌రెడ్డి ఎమ్మెల్యేగా చేసేందుకు తనవంతు కృషి చేస్తానని సింగరయ్య అన్నారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో టోర్నమెంట్ నిర్వాహకులు, సెలక్షన్ కమిటీ సభ్యులు

నరసరావుపేట ఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల కబడ్డీ జట్టును కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, వ్యాయామ అధ్యాపకుడు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు గురువారం ప్రకటించారు. గత రెండురోజులుగా కళాశాలలో నిర్వహించిన వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ టోర్నమెంట్, వర్సిటీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం వివిధ కళాశాలల జట్ల నుంచి ప్రతిభ చూపిన క్రీడాకారులను సెలక్షన్ కమిటీ వర్సిటీ జట్టులోకి ఎంపిక చేసినట్లు వివరించారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ పి.గణేష్ వ్యవహరించారు.

వర్సిటీ పురుషుల కబడ్డీ జట్టు..

బి.ప్రసన్నకుమార్, బి.నాగఫణీంద్ర, వి.అరుణ్, జె.అంకాలు (కృష్ణవేణి డిగ్రీ కళాశాల, నరసరావుపేట), జి.లక్ష్మారెడ్డి, పి.బాలకృష్ణారెడ్డి (పీఎన్‌సీపీ కళాశాల, శింగరకొండ), వై.నాజర్ (పీఏఎస్ కళాశాల, పెదనందిపాడు), జి.పవన్‌కుమార్ (ఏబీఆర్ ప్రభుత్వ కళాశాల, రేపల్లె), పి.అనిల్‌ప్రసాద్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు), కె.వెంకటేష్, జి.సమరసింహారెడ్డి (ఎస్‌వీఆర్ఎం కళాశాల, నగరం), ఎస్.ధరణికుమార్ యాదవ్ (వర్సిటీ కళాశాల), స్టాండ్‌బై క్రీడాకారులుగా సీహెచ్ సాయిబాబు, ఎ.నవీన్‌కుమార్‌రెడ్డి, ఎ.సుబ్బారెడ్డి ఎంపికయ్యారు. టోర్నమెంట్, జట్టు ఎంపిక పరిశీలకుడిగా డాక్టర్ డి.సూర్యనారాయణ (వర్సిటీ, యోగా కో–ఆర్డినేటర్) వ్యవహరించారు.

రెంటాలలో క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

రూ.1.10 లక్షలు నగదు, ల్యాప్‌ట్యాప్, 4 సెల్‌ఫోన్‌లు స్వాధీనం



నిందితులను మీడియాకు చూపుతున్న గురజాల డీఎస్పీ పల్లపురాజు, సీఐ జయకుమార్, ఎస్ఐ సామేల్

రెంటచింతల: మండలంలోని రెంటాల గ్రామంలోని ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠాను గురువారం అరెస్ట్ చేసినట్లు గురజాల డీఎస్పీ పల్లపురాజు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు రెంటాల గ్రామంలోని శేరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో గొంటు రవి కిరణ్‌రెడ్డితో కలిసి ప్రపంచకప్ మ్యాచ్ (భారత్–శ్రీలంక)కు సంబంధించి బెట్టింగ్‌కు పాల్పడుతుండగా రెంటచింతల ఎస్ఐ సామేల్ రాజీవ్‌కుమార్ పోలీసులు సిబ్బందితో కలిసి దాడిచేసి వారిద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి రూ.1.10 లక్షలు నగదు, ఒక ల్యాప్‌ట్యాప్, 4 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రవికిరణ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు కూడా హైదరాబాద్‌లో ఉంటూ పల్నాడు జిల్లా , చుట్టుపక్కల జిల్లాల్లో సబ్ – బుకీలు, పంటర్స్‌ను ఏర్పాటు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొంటు రవికిరణ్‌రెడ్డి బుకీగా ఉంటూ బెంగళూరులో మెయిన్ బోర్డు పెట్టి లైన్‌ని సబ్ – బుకీలకు ఇచ్చి బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇతర సబ్ – బుకీలను, పంటర్స్‌ను గుర్తించాల్సిందన్నారు. కారెంపూడి సీఐ జయకుమార్‌తో కలిసి ఈ కేసును పర్యవేక్షిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

జగనన్న గోరుముద్దతో పోషకాహారం

- ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ చిట్టా విజయ ప్రతాప్ రెడ్డి
- జిల్లాలోని పలు పాఠశాలలు, హాస్టళ్లలో భోజనం పరిశీలన



శావల్యాపురం హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న చైర్మన్ చిట్టా విజయ ప్రతాప్ రెడ్డి

బొల్లాపల్లి: పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలో గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిట్టా విజయప్రతాప్ రెడ్డి సందర్శించారు. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి అమలుతీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను రుచిచూశారు. వెల్లటూరు జడ్పీహైస్కూల్, కేజీబీవీ, మూగచింతలపాలెం యూపీ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఫుడ్‌కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా పోషకాహారం అందిస్తున్నారని, మెనూ ప్రకారం అందుతున్న ఆహార పదార్థాలను విద్యార్థులకు రుచికరమైనవి, పోషకాహారంతో కూడుకున్న పదార్థాలను వివరించారు. అదేవిధంగా మండలంలోని సీతారామపురం తండాలో గురువారం రేషన్ పంపిణీ బియ్యం వాహనాన్ని ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీ చేశారు. అదేవిధంగా ఫౌండేషన్‌సీడ్ చిల్డ్రన్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్, డీఎస్‌ఓ ఎస్.పద్మశ్రీ, డీఎం జి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ..

బొల్లాపల్లి: కాలం చెల్లిన ఆహార పదార్థాలను చిన్నారుల కోసం వినియోగించరాదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సీహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. సరికొండపాలెం తండా, వెల్లటూరు ఎస్సీ కాలనీ, నాయుడుపాలెం, సీతారామపురం తండా, మూగచింతలపాలెం మెయిన్ అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. ఆయా సెంటర్లలో గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం నుంచి ఆహార పదార్థాలను పరిశీలించారు. వినుకొండ సీడీపీఓ అనురాధ, తహసీల్దార్లు ఎస్. దుర్గేశ్వర రావు, కిరణ్‌కుమార్, సీఎస్‌డీటీ వై. లక్ష్మణరావు, వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల విప్లవం..

శావల్యాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల విప్లవం కొనసాగుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిట్టా విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గంటావారిపాలెంలో అంగన్‌వాడీ సెంటరు, శావల్యాపురం హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అమెరికా వెళ్లి అక్కడ ఐక్యరాజ్యసమితిలో ఆంగ్లంలో మాట్లాడి మన రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటారన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు ఫుల్ అయ్యాయని బోర్డులు పెట్టే రోజులు వస్తున్నాయన్నారు. ఆయనతో పాటు డీఎస్‌ఓ పద్మశ్రీ, సివిల్ సప్లయీస్ డీఎం వరలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ మాణిక్యరావు, ఆహార భద్రత అధికారి సీహెచ్ లక్ష్మినారాయణ, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, సీఎస్‌డీటీ లక్ష్మినారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యత కలిగిఉండాలి..

వినుకొండ(నూజెండ్ల): బాధ్యత కల్గిన అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లను తనిఖీలు చేయాలని ఫుడ్‌కార్పొరేషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఐదు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలపై చిత్తశుద్ధితో నిధులు ఖర్చు చేస్తుందని మెనూ ప్రకారం కొన్నిచోట్ల విద్యార్థులకు, ఆహారం అందించడం లేదన్నారు. బాధ్యత కల్గిన మండలస్థాయి అధికారులు ఆయా సెంటర్లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని బీసీ వసతి గృహంతోపాటు, పలు హాస్టళ్లను, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనరు వెంకయ్య, మండలాల అధికారులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



దంటు మంగమ్మ

గుంటూరు రూరల్: శతాధిక వృద్ధురాలు మృతిచెందిన ఘటన గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో చోటు చేసుకుంది. దంటు మంగమ్మ (109) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె భర్త కోటిరెడ్డి గతంలో మృతి చెందారు. మృతురాలికి ఎనిమిది మంది సంతానం. నేటి వరకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉండేదని, మంగమ్మ మృతి తీరని లోటని గ్రామస్తులు తెలిపారు.

ముస్లింల అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న పాలన

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా



హర్ దిల్‌మే వైఎస్సార్ బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా

చిలకలూరిపేట: ముస్లిం మైనార్టీల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని.. ముస్లింల ఆత్మ గౌరవం పెంచేవిధంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా చెప్పారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాథ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖాదర్‌బాషా మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది మహానేత డాక్టర్ వైఎస్సార్ అని చెప్పారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి బాటలోనే ఏ ఒక్క ముస్లిం ఆర్థిక ఇబ్బందులతో వెనకబడి పోకూడదనే ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు, మైనార్టీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి చరిత్ర సృష్టించారని వెల్లడించారు. గడిచిన నాలుగేళ్లలో వివిధ పథకాల ద్వారా 34,17,199 లబ్ధిదారుల ఖాతాల్లో రూ.11,896 కోట్లు జమ చేశారని వెల్లడించారు. నాడు మైనార్టీ విద్యార్థులకు డాక్టర్ వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం ద్వారా ఉన్నత చదువులను అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. నేడు ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకం కింద చిన్నారుల తల్లుల ఖాతాల్లోకి ఏటా రూ.15 వేలు జమ చేస్తున్నారని, విద్యా దీవెన కింద 1.83 లక్షల మందికి, జగనన్న వసతి దీవెన కింద 1.99 లక్షల ముస్లిం విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. 45 ఏళ్లు పైబడిన 2.20 లక్షల మంది ముస్లిం అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఉప ముఖ్యమంత్రి పదవి ముస్లింలకు ఇచ్చారని గుర్తుచేశారు. దీంతో పాటు నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలను చట్టసభలకు పంపారని, ఇద్దరు మేయర్లు, 11 మున్సిపల్ చైర్మన్లుగా ముస్లింలకు అవకాశం కల్పించి చరిత్ర సృష్టించారని చెప్పారు. అదే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బీజేపీతో పొత్తు పెట్టుకొని నాలుగున్నరేళ్లపాటు మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించలేదని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ అల్లీమియా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు బేరింగ్ మౌలాలి, షేక్ బాజి, మౌజన్లు, ముతవల్లీలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువత ఒత్తిడిని అధిగమించాలి

- భవిష్యత్‌కు మంచి బాటలు వేసుకోవాలి
- ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ సరిత



సరితను సత్కరిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు, కళాశాల యాజమాన్యం

ప్రత్తిపాడు: నేటి తరం యువత ఒత్తిడిని అధిగమించి, భవిష్యత్‌కు మంచి బాటలు వేసుకోవాలని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ కె.జి.వి. సరిత అన్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం రోటరీ క్లబ్ గుంటూరు రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ సహకారంతో యూత్ స్ట్రెస్ మేనేజ్మెంట్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ కె.జి.వి.సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు రకరకాల కారణాలతో విపరీతమైన ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. అలాంటి ఒత్తిడి నుంచి విద్యార్థులు, యువత బయటకు రావాలన్నారు. ఏ విధంగా బయటికి రావాలి? ఒత్తిడిని ఎలా అధిగమించాలి అన్నదానిపై విద్యార్థులకు మెలకువలను వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ గుంటూరు ప్రెసిడెంట్ కె. భాస్కరరావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, ట్రెజరర్ కె.బి.వి.ప్రసాద్ సెంటినెంటల్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసరావు, సెక్రటరీ ఎం. రాజగోపాల్, ట్రెజరర్ వి. స్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపిస్టు హత్య కేసులో నిందితుడి అరెస్టు

- వివాహేతర మహిళ తండ్రే హంతకుడు
- వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ



వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ ఎస్పీ నచికేత్ షెల్కే, ఎస్‌హెచ్‌ఓ షేక్ అన్వర్‌బాషా

గుంటూరు ఈస్ట్: ఫిజియోథెరపిస్టును హత్య చేసిన కేసులో నిందితుడిని కొత్తపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈస్ట్ సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ నచికేత్ షల్కే, కొత్తపేట ఎస్‌హెచ్ఓ షేక్ అన్వర్‌బాషా కేసు వివరాలను వెల్లడించారు. గతనెల 29వ తేదీ రాత్రి గుంటూరు నగరంలోని ఫిజియోథెరఫిస్టుగా పనిచేస్తున్న బెల్లంకొండకు చెందిన సత్తెనపల్లి సీతారామాంజనేయులు ఇంట్లో హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసి వివరాలు నమోదు చేసిన పోలీసులు వివరాలు సేకరించారు. సీతారామాంజనేయులు రెండు సంవత్సరాల క్రితం తన సోదరి కుమార్తెను వివాహం చేసుకున్నాడు. అయితే ఆమె సుబెల్లంకొండలో ఉంచి తాను గుంటూరులో విధులు నిర్వహిస్తూ ఇక్కడే నివాసం ఉంటున్నాడు. తాను పనిచేసే ఆసుపత్రిలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న ఓ యువతిని ప్రేమించాడు. మాయమాటలు చెప్పి ఆమెను వలలో వేసుకుని ఆమెతో సహజీవనం చేస్తున్నాడు.

అయితే సదరు యువతి తండ్రి ఆర్టీసీ ఉద్యోగి పాకనాటి శ్రీనివాసరెడ్డికి ఇది ఇష్టం లేదు. సీతా రామాంజనేయులును తన కుమార్తెను వదిలి వేయాలని చెప్పినా వినలేదు. అయితే శ్రీనివాసరెడ్డి తన కుమార్తెను ఉన్నత చదువు కోసం అమెరికా పంపించాడు. ఆ విధంగానైనా తన కుమార్తె సీతా రామాంజనేయులుకు దూరమవుతుందని ఆశించాడు. అయితే ఇరువురి మధ్య బంధం పెరిగింది కానీ తగ్గలేదు. సీతారామాంజనేయులు అమెరికాలో ఉన్న యువతిని ఇండియా వచ్చేయాలని కోరాడు. దీంతో ఆమె ఈనెల 1న గుంటూరు వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంది. అయితే తన కుమార్తెను ఉన్నత చదువు పూర్తయ్యే వరకు ఇండియా రావద్దని బ్రతిమలాడినా ఆమె వినలేదు. శ్రీనివాసరెడ్డి గత నెల 29వ తేదీ రాత్రి పథకం ప్రకారం సుత్తి, కారం పొడి బ్యాగులో పెట్టుకుని సీతారామాంజనేయులు వద్దకు వచ్చి కుమార్తెను ఇండియా రాకుండా చదువు కొనసాగించేలా చేయమని కోరాడు. ఒప్పుకోకపోవడంతో కోపోద్రిక్తుడైన శ్రీనివాసరెడ్డి సీతారామాంజనేయులు కళ్లల్లో కారం కొట్టి, సుత్తితో తలపై విచక్షణా రహితంగా మోదాడు. దీంతో సీతారామాంజనేయులు తలపై బలమైన గాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు శ్రీనివాస రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన సుత్తిని స్వాధీనం చేసుకున్నారు. కేసు పురోగతిలో కృషి చేసిన ఎస్‌హెచ్ అన్వర్‌బాషా, ఎస్సైలు ఎస్.శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీనారాయణ రెడ్డి, షేక్ ఎం.డి.మీరజ్, హెడ్‌కానిస్టేబుళ్లు ఎం.కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, ఎన్.రవి, కానిస్టేబుళ్లు కె.శ్రీక్రాంత్‌రెడ్డి, ఎస్.ఎస్.ఆర్.కోటేశ్వరరావు, ఎ.మల్లికార్జునరావు, కె.వీరా స్వామి, ఎం.పవన్‌లను ఏఎస్పీ అభినందించారు.

సామర్థ్య పరీక్షకు సర్వం సిద్ధం

- నేడు 41 పాఠశాలల్లో 1,851 మంది విద్యార్థులకు సామర్థ్య పరీక్ష
- ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారులు వెల్లడి



పట్టణంలో పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు

సత్తెనపల్లి: పాఠశాల స్థాయిలో అకడమిక్ స్టాండర్డ్స్ అంచనా వేసేందుకు ఎస్‌సీఈఆర్‌టీ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహిస్తుందని మండల విద్యాశాఖ అధికారి–1 ఎ.శ్రీనివాసరావు అన్నారు. సత్తెనపల్లి మండల పరిధిలో శుక్రవారం నిర్వహించనున్న స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(ఎస్ఈఏఎస్)లో భాగంగా గురువారం పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ లక్ష్యంగా విద్యా వ్యవస్థలో నిరంతర కసరత్తు జరుగుతుందన్నారు. విద్యార్థుల తరగతి వారీగా అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ప్రభుత్వం ఎప్పటికప్పుడు సరికొత్త సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తెలుసుకునేందుకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నాస్ సర్వే టెస్ట్ నిర్వహిస్తుండగా చివరిసారిగా 2021లో నిర్వహించారన్నారు. తిరిగి వచ్చే ఏడాదిలో నాస్ సర్వే నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ సర్వేకు ముందుగా స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే టెస్ట్ మండల స్థాయిలో చేపట్టడం జరుగుతుందన్నారు. శుక్రవారం దేశవ్యాప్తంగా ఇది నిర్వహించబడుతుందన్నారు. సత్తెనపల్లి మండల పరిధిలో 41 ప్రైవేట్, ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతుందని, మండలం మొత్తం మీద 1,851 మంది విద్యార్థులు వివిధ మాధ్యమాలలో ఈ పరీక్ష రాయడం జరుగుతుందన్నారు. మండల విద్యాశాఖ అధికారి–2 ఎ.రాఘవేంద్రరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహించేందుకు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. 3, 6, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాస్తారన్నారు. మూడో తరగతి విద్యార్థులకు అదే తరగతి సిలబస్‌పై, ఆరో తరగతికి 5వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు 8వ తరగతి సిలబస్‌పై పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ ఎంపిక చేసిన పాఠశాలల్లో మాత్రమే ఓఎంఆర్ షీట్ విధానంలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

గుంటూరు వెస్ట్: దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే బాణాసంచా దుకాణాల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో అధికారులు, బాణాసంచా సామగ్రి విక్రేతలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సామగ్రి నిల్వ చేసే గోడౌన్లు నిబంధనలకు అనుగుణంగా ఉండాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు వ్యాపారులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు. గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, పొన్నూరు, తెనాలి ప్రాంతాల్లో నివాసాలకు దూరంగా ఉండే విధంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం సోమవారం లోపు దుకాణాలకు దరఖాస్తు చేసుకుంటే పండుగ నాలుగు రోజుల ముందు అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో దరఖాస్తులు స్వీకరించడం, అనుమతులు మంజూరు చేయడం చేయాలన్నారు. వ్యాపారాలు జరిగే ప్రాంతాల్లో రద్దీని కంట్రోల్ చేయడంతోపాటు పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ వివరించారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ పి.శ్రీకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.